# 1. భాష, మాతృభాష, మాతృభాష బోధనా లక్ష్యాలు

1. 'భాష' అనే ధాతువు ఏ భాషకు సంబంధించింది?
   ఎ) ప్రాకృతం బి) సంస్కృతం సి) ఆంధ్రం డి) ద్రావిడ
2. ''భాష అనేది అనంత వాక్యాల సముదాయం'' అని నిర్వచించిన భాషా శాస్త్రవేత్త?
   ఎ) మ్యాక్స్‌ముల్లర్ బి) హాకెట్ సి) ఎమ్మాన్‌బాచ్ డి) కాల్డ్వెల్
3. ''అసంకల్పితంగా ఉత్పన్నమయ్యే కంఠధ్వనులే భాష'' అని చెప్పిన భాషా శాస్త్రవేత్త ?
   ఎ) సప్పీర్ బి) ప్లాటో సి) అరిస్టాటిల్ డి) నార్వే
4. భావ వినిమయానికీ పరస్పర సహకారానికీ, సంస్కృతీ విస్తృతికి ఉపకరించే వాగ్రూప ధ్వని సంకేత సముదాయమే భాష అని చెప్పిన భాషావేత్త?
   ఎ) హాకెట్ బి) స్టుర్ట్‌వర్డ్ సి) నార్వే డి) సప్పీర్
5. మనిషి మనోభావాలు ఏ భాషావాదానికి ప్రాతిపదిక?
   ఎ) డింగ్ డాంగ్ వాదం బి) భౌభౌ వాదం సి) పూ పూవాదం డి) స్వతస్సిద్ధ వాదం
6. భౌభౌ వాద సిద్ధాంతకర్త ?
   ఎ) డార్విన్ బి) ప్లేటో సి) పైథాగరస్ డి) మ్యాక్స్ ముల్లర్
7. ధాతువాద సిద్ధాంతకర్త ?
   ఎ) అరిస్టాటిల్ బి) యాస్కుడు సి) డార్విన్ డి) ఛామ్‌స్కీ
8. భాష ఓ సంస్కృత కథనమని చెప్పిన భాషాశాస్త్రవేత్త ?
   ఎ) నార్వే బి) రూసో సి) అరిస్టాటిల్ డి) ఎ.పి. మేరియా
9. 'టట్ టట్' వాదానికి మరో పేరు?
   ఎ) స్వతస్సిద్ధ వాదం బి) ధాతువాదం సి) పూపూవాదం డి) సంకేత వాదం
10. 'హైలెస్సా!', 'హాయ్‌రాయ్' పదాలు ఏ భాషావాదానికి చెందినవి?
    ఎ) డింగ్‌డాంగ్ వాదం బి) యెహెహో వాదం సి) టట్-టట్ వాదం డి) ధాతువాదం
11. భారతదేశంలో త్రిభాషా సూత్రం ఎప్పటి నుంచి అమల్లో ఉంది?
    ఎ) 1956 బి) 1974 సి) 1966 డి) 1982
12. అధికార భాషా సంఘం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
    ఎ) 1966 బి) 1974 సి) 1980 డి) 1985
13. తెలుగు అధికార ఉద్యమ స్ఫూర్తికీ, వ్యాప్తికీ కృషిచేసిన వ్యక్తి?
    ఎ) శ్రీ పి.వి. నరసింహా రావు బి) కాళోజి
    సి) డా॥ సి. నారాయణ రెడ్డి డి) శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య
14. మాతృభాష తల్లిపాల వంటిది పరాయి భాష పోతపాల వంటిదని చెప్పిన వ్యక్తి?

ఎ) గాంధీజీ
బి) రవీంద్రనాథ్ ఠాగూరు
సి) నెహ్రూ
డి) వావిలాల

15. ''పరభాష ద్వారా బోధన సోపానాలు లేని సౌధం లాంటింది'' అని అన్నది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ సి) ఠాగూరు డి) వావిలాల

16. మాతృభాష బోధనా మాధ్యమంగా రూపొందించాలని నొక్కిచెప్పిన వ్యక్తి?
ఎ) నెహ్రూ బి) వల్లభాయ్ పటేల్ సి) మహాత్మాగాంధీ డి) రవీంద్రుడు

17. ప్రాచీన కావ్య భాషా సంప్రదాయాన్ని ఏమని పిలుస్తారు?
ఎ) ఆధునిక భాష బి) గ్రాంథిక భాష సి) వ్యావహారిక భాష డి) మాండలిక భాష

18. గ్రాంథిక భాషా ఉద్యమ నాయకులు?
ఎ) కందుకూరి వీరేశలింగం
బి) చిలకమర్తి
సి) కొక్కొండ వేంకటరత్నం పంతులు
డి) జయంతి రామయ్య

19. వ్యావహారిక భాషా ఉద్యమ నాయకులు?
ఎ) గిడుగు రామమూర్తి పంతులు
బి) పురిపండా అప్పలస్వామి
సి) గురజాడ
డి) వీరేశలింగం

20. తెలుగు వాచక పఠన ప్రధాన ఉద్దేశం?
ఎ) విస్తార పఠనం
బి) క్షుణ్ణపఠనం
సి) మౌనపఠనం
డి) సామూహిక పఠనం

21. జాతీయ భాషగా హిందీ ఉండాలని ప్రతిపాదించింది?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) పటేల్ సి) గాంధీజీ డి) అబ్దుల్ కలామ్

22. జాతీయాలకు మరో పేరు?
ఎ) సామెతలు బి) పదబంధాలు సి) సమాసాలు డి) నానార్థాలు

23. మన విద్యా ప్రణాళికలో మాతృభాషా బోధనకు ఎన్ని పీరియడ్లు కేటాయించారు?
ఎ) నాలుగు బి) ఐదు సి) ఆరు డి) ఎనిమిది

24. చూసిరాతకు మరోపేరు?
ఎ) ఉక్త లేఖనం బి) సృజనాత్మక లేఖనం సి) శ్లిష్ట లేఖనం డి) దృష్ట లేఖనం

25. కొఠారి కమిషన్ ప్రతిపాదన అనుసరించి ప్రాథమిక తరగతుల భాషా బోధనకు ఎంత సమయం కేటాయించారు?
ఎ) 40% బి) 20% సి) 50% డి) 55%

26. అభినవాచార్యకం అనే గ్రంథం దేనికి సంబంధించింది?
ఎ) భాషాశాస్త్ర విషయం
బి) పఠన సూత్ర వివరణ
సి) బోధనా పద్ధతుల వివరణ
డి) చర్చా పద్ధతి వివరణ

SAKSHI

27. ఉపాధ్యాయుడికి పాఠ్యపుస్తకం?

ఎ) హస్త భూషణం  బి) బోధనోపకరణం  సి) మస్తక భూషణం  డి) గౌరవ సూచకం

28. 'కరికులమ్' – ఏ భాషా పదం?

ఎ) ఫ్రెంచి  బి) గ్రీకు  సి) ఆంగ్లం  డి) లాటిన్

29. ద్వితీయ భాషగా తెలుగు అభ్యసించే విద్యార్థుల మాతృభాష?

ఎ) కన్నడం  బి) మరాఠీ  సి) గుజరాతీ  డి) పైవన్నీ

30. ద్వితీయ భాషగా తెలుగు బోధనలో ఉండవలసిన ముఖ్యాంశాలు?

ఎ) జాతీయ సమైక్యత  బి) జాతీయ పర్వదినాల ప్రాధాన్యం

సి) జాతీయ గీతాల ప్రాధన్యం  డి) పైవన్నీ

31. ద్వితీయ భాషగా తెలుగు నేర్చుకొనేవారికి ఉపయుక్తమయ్యే బోధనా పద్ధతి?

ఎ) సన్నివేశ పద్ధతి  బి) సంభాషణా పద్ధతి  సి) చిత్రాల పద్ధతి  డి) పైవన్నీ

## సమాధానాలు

1) బి 2) సి 3) ఎ 4) బి 5) సి 6) డి 7) బి 8) డి 9) సి 10) బి 11) సి 12) బి 13) డి 14) బి 15) సి 16) సి 17) బి 18) డి 19) ఎ 20) బి 21) సి 22) బి 23) సి 24) డి 25) బి 26) సి 27) బి 28) డి 29) డి 30) డి 31) డి

SAKSHI